క్లుప్తంగా

డీసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను గురువారం కాంగ్రెస్ మండలనాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీని కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో అభినందించారు. మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పోకల శివకుమార్, నామాల బుచ్చయ్య, గొరిగ రవి, మినుముల యాదవ రెడ్డి, లోనె శ్రవణ్, కుమార్, నారగోని కుమార్ తదితరులు ఉన్నారు.

సోమేశ్వర ట్రాక్టర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

పాలకుర్తి: సోమేశ్వర ట్రాక్టర్స్ యూనియన్ నూతన కమిటీని పాలకుర్తిలో గురువారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా కమ్మగాని నాగయ్య, ఎల్లబోయిన సోమ్మల్లు, అధ్యక్షుడిగా కొంగరి రాజు, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ లుక్మాన్, ప్రధాన కార్యదర్శిగా గాదె నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా రాజేశ్వర్, కోశాధికారిగా జీడీ నిరంజన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మామిండ్ల శోభన్, కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ రియాజ్, తొట్టె సంపత్, రమేష్, సోమరాజు, కొంరెల్లి, కుమార్, సమ్మయ్య ఎన్నికయ్యారు.

పట్టాలు ఉన్నవారికి భూములు ఇప్పిస్తా



చిల్పూరు: అక్రమంగా భూకబ్జాలకు ఎవరైతే పాల్పడ్డారో వారు ఎతటి వారైనా విచారణ చేయించి పట్టాలు ఉన్న వారందరికీ తిరిగి భూములు ఇప్పిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూ బాధితులకు హామీ ఇచ్చారు. మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన 40 మందికి 1990లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి ఎకరం వ్యవసాయ భూమిని పట్టా చేసి ఇచ్చిందని, తదుపరి గ్రామానికి చెందిన నాయకులు అక్రమ పట్టాలు చేసి ఇతరులకు అమ్ముకున్నారని, ఈ విషయమై కాంగ్రెస్ మండల నాయకుడు మాలోత్ రాజు ఆధ్వర్యంలో భూ బాధితులు గురువారం హనుమకొండలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. కాగా, స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్‌ద్వారా ఫోర్జరీ సంతకాలు చేసిన వారిపై చర్యలు తీసుకుని పట్టాలు ఉన్న వారందరికీ తిరిగి భూములు ఇప్పించాలని ఆదేశించారు. నాయకులు రంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలబోయిన నరేష్, మోతె మహేష్, పిట్టల రాజ్‌కుమార్, వెంకన్న, తుపాకలు శంకర్, నీల కర్ణాకర్, మోతె ఉపేందర్, మాలోతు జంపరాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



లింగాలఘణపురం: నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం మండలంలోని నెల్లుట్లలో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని, న్యాయ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదానందం, కుమార్, ఎల్లయ్య, రామచంద్రం, ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

జనగామ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్తీక్, నితీష్, రాజు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణరాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం రావడం ఖాయమని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోటం శ్రీనివాస్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చిందని, అదే ఊపుతో తెలంగాణలో పార్టీ బలోపేతం కావడం ఖాయమన్నారు. నాయకులు మోహన్‌నాయక్, ధర్మారెడ్డి, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

నులిపురుగులను నివారించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకన్న



తరిగొప్పులలో..



నర్మెట: మందు వేస్తున్న వైద్యాధికారిణి



చిల్పూరు: బాలలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్యసిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్: బాలల్లో నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం నిర్వహించిన మందుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితం కోసం తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధీర్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జనార్ధన్, డాక్టర్ ప్రసన్నకృష్ణ, సీహెచ్‌ఓ సాంబయ్య, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ కాళహస్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి..

పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. స్థానిక హోలీక్రాస్ స్కూల్‌లో చేపట్టిన కార్యక్రమంలో రవి పాల్గొని మాత్రలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ దయాకర్, టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: విద్యార్థులు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగయ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిను పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణే లక్ష్యం

నర్మెట: నులిపురుగుల నివారణే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తూ మందులు పంపిణీ చేయాలని మండల వైద్యాధికారిణి రవళి స్టెల్లా అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మండలాల్లోని పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబ్లెట్స్ అందజేశారు. విక్రం, సూపర్‌వైజర్లు భాగ్య , శ్రీను , పద్మావతి, సిబ్బంది కుల్సుం సుల్తానా, సునంద, విజయశాంతి, కరుణ, మల్లయ్య, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటాద్రిపేటలో..

చిల్పూరు: పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని మల్కాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ కుశాలి అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల సూపర్‌వైజర్ దూలమ్మ, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, పంచాయతీ కార్యదర్శి పిట్టల బాబు, ఏఎన్‌ఎం సరిత, ఆశలు రాధ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: జీర్ణాశయవ్యవస్థ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి రాజపురి రవితేజ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోన్ మాత్రలు వేసి అవగాహన కల్పించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, హాస్టల్ ప్రత్యేకాధికారి సుకన్య, ఎస్‌సిహెచ్‌ఓ వెంకటస్వామి ఎఎన్‌ఎం వసంత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనాథ్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పరంగా నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. గురువారం మండలంలోని సీతారాంపురం గ్రామ పంచాయయతీ వద్ద జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

కొడకండ్ల: నులిపురుగుల నివారణతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూరాబా పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ అంజయ్య, డాక్టర్ హరికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్‌ఓ ఈరెంటి స్వప్న, శాదర, ధనలక్ష్మి, ఫర్వానా, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: పిల్లలు నులిపురుగు నివారణ మాత్రలను వేసుకోవాలని మండల వైద్యాధికారి రూనీస్ అన్నారు. మండలంలోని కొడవటూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బాలలకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి బ్యాంగి రూపాచైతన్య, ఆశలు అనిత, అనూష, అంగన్ ప్రేమలక్ష్మి, శ్యామల, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు.

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ రడపాక సుదర్శన్ మాట్లాడారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీటీసీ స్రవంతి, డాక్టర్ విష్ణు ఉన్నారు.

జనగామ రూరల్: నులిపురుగుల నుంచి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం అందించే అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. మండలంలోని శామీర్‌పేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం కె సుదీర్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, ఎల్ రాణి, ఆశలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సత్రం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో ఏఎన్ఎమ్ అనిత, స్వర్ణలత, టీచర్‌లు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.



జనగామ రూరల్: శామీర్‌పేటలో..



కొడకండ్ల: మాత్రలు వేస్తున్న యాకయ్య



బచ్చన్నపేట: మాత్రలను వేస్తున్న డాక్టర్ రూనీస్



పాలకుర్తి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో..



దేవరుప్పుల: అవగాహన కల్పిస్తున్న రవితేజ



జఫర్‌గఢ్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ సుదర్శన్

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

లింగాలఘణపురం: మండలంలోని కుందారం శివారు రెడ్డిపురంలో గురువారం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ మంద రజితఉపేందర్, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సుగుణ, మండల అధ్యక్షుడు నర్సింహులు, దిలీప్‌రెడ్డి, అశోక్, ప్రవీణ్, నాగరాజు, అనిల్, బాలరాజు, ఉపేందర్‌తోపాటు పాల్గొన్నారు.

భార్య ఆచూకీ లేదని.. భర్త ఆత్మహత్య

రఘునాథపల్లి: గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన భార్య మూడు రోజులుగా ఆచూకీ లేదని మనస్తాపం చెందిన భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అశ్వరావుపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ముప్పిడి వెంకటయ్య (42)–సునీత దంపతులకు కుమారుడు అఖిల్, కూతురు అనూష ఉన్నారు. కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ చోటు చేసుకుంది. దీంతో సునీత పుట్టింటికి వెళ్లింది. భార్య కోసం అత్తగారింటికి ఫోన్ చేసి అడుగగా తమ ఇంటికి రాలేదన్నారు. తీవ్ర ఆందోళనకు గురైన వెంకటయ్య భార్య కోసం బంధువులు, పలు గ్రామాల్లో వెతికినా ఆచూకీ లేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన వెంకటయ్య మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం ఇంటి పక్క వారు గుర్తించి చూడగా వెంకటయ్య ఉరికి వేలాడుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాన్ని జనగామ ఏరియా ఆస్పత్రిలోని మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

తండాలకు బస్సు సౌకర్యం



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న యాదగిరి

తరిగొప్పుల: మండలంలోని పలు తండాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మండల ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. భోజ్యా నాయక్ తండా, కొత్త తండా, మాన్సింగ్ తండా, సోమ్లా తండా, వాచ్య తండా బాల్యభూక్య తండా, బంజరుపల్లి, అంకుశాపురం, సోలిపురం గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు సౌకర్యంగా సర్వీసులు ఉంటాయని అన్నారు. సహకరించిన జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, కంట్రోలర్ బాలశివారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంద్రారెడ్డి, రాజుగౌడ్, పాపిరెడ్డి, లూక, మైకల్, తిరుపతి, హరిలాల్, భీమా, భూక్య, తిరుపతి, సాయిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా



రఘునాథపల్లి: ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి: పేదరికంతో వైద్యం చేయించుకోలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లికి చెందిన మడికంటి మధు చికిత్స కోసం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.80 వేల ఎల్‌ఓసీని గురువారం హనుమకొండలో తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు కడియం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మారుజోడు రాంబాబు, పోకల శివకుమార్ నామాల బుచ్చయ్య, నీల ఆగయ్య, లోనె శ్రవణ్, భూక్య హుస్సేన్ ఉన్నారు.

పరామర్శ

మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన గొరిగె భిక్షపతి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చెరుకు గౌరయ్య, కన్నా సుధాకర్‌ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా రఘునాథపల్లిలో ఇటీవల మృతి చెందిన పేర్ని జ్యోతి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బొల్లం అజయ్, నాయకులు మారుజోడు రాంబాబు, మల్కాపురం లక్ష్మయ్య, కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్‌రెడ్డి, నామాల బుచ్చయ్య, గొరిగ రవి, రచ్చ సోమనాథ్, గైని శ్రీనివాస్, పగిడిపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

జఫర్‌గఢ్: ఆపత్కాలంలో పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన నాగపూరి సాంబకుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియగానే తక్షణమే స్పందించిన శ్రీహరి అత్యవసర చికిత్స నిమిత్తం రూ. 2లక్షల 50 వేల ఎల్‌ఓసీని మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ సర్పంచ్‌లు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మీదికొండ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, ఎంపీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తాళ్లపెల్లి సమ్మయ్య, చల్లా రాజమహేందర్‌రెడ్డి, భూక్య సుధాకర్, బత్తిని దశరథం, కొంకటి రమేష్, బూరు నరేందర్, సూర్యనారాయణ, దాసు ఉన్నారు.

నేడు సోమేశ్వరాలయంలో భక్తి సంకీర్తన

పాలకుర్తి టౌన్: ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం వాగ్గేయ కారుడు ఎర్రగొల్ల శ్రీనివాస్ బృందం భక్తి సంకీర్తన విభావరి నిర్వహించనున్నట్లుగా ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. స్వామి వారి సంగీత నివేదనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురంలో ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన ఒకటో తరగతి చిన్నారులకు గురువారం ఉపాధ్యాయబృందం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్ మాట్లాడుతూ మాతృ భాషతోపాటు ఇంగ్లిష్ మీడియంలో సకల వసతులతో ఉచిత విద్యను అందించే ప్రభుత్వపాఠశాలలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైస్కూల్ హెచ్‌ఎం శివాజీ, స్థానిక హెచ్‌ఎం ముడిదె రాము, ఉపాధ్యాయులు చల్ల విజయపాల్ రెడ్డి, సరిత, ప్రభాకర్ రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో సమస్యల తిష్ట

● మౌలిక వసతులు కరువు



గేటు లేని ఆరోగ్య ఉప కేంద్రం

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం ఆరోగ్య ఉప కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయి. నిత్యం ఎందరికో వైద్య పరీక్షలు చేసి జబ్బులు తగ్గేందుకు మందులు ఇస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం కేంద్రంలో నెలకొన్న సమస్యలను పట్టించుకోవడం లేదు. ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్‌తో పాటు ఐదుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. వీరంతా మహిళలే. అంతే కాకుండా ప్రతీ రోజు 50 మందికి ఓపీ చూసి మందులు ఇవ్వడం జరుగుతోంది. వివిధ పరీక్షల నిమిత్తం మహిళలు వస్తే గర్భధారణ పరీక్ష చేయాలంటే వారికి మూత్ర పరీక్ష చేయాలి. కానీ అందుకు తగినట్టుగా ఇక్కడ బాత్‌రూం, మరుగుదొడ్డి, నీటి సౌకర్యంలేదు. దీంతో మూత్ర పరీక్ష అవసరమయ్యే వారు ఇంటికి వెళ్లి రావాల్సిన దుస్థితి నెలకొంది. ఇక సిబ్బంది బాధ వర్ణణాతీతం . ఉప కేంద్రానికి ప్రహరీ ఉన్నా గేటు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రివేళలో మందు బాబులకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోగులు, సిబ్బంది బాధను అర్థం చేసుకుని వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా..



తమతో పాటు వైద్య పరీక్షలకు వచ్చే మహిళలకు ఇక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తా.

– శ్వేత, వైద్యురాలు

సౌకర్యాలు కల్పించాలి..



వైద్యం కోసం ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే వారికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారు. ఒక్కోసారి ఆలస్యం అయితే ఒకటికి.. రెండుకు వెళ్లలేని పరిస్థితి. ఈ సమస్య తమతోపాటు సిబ్బంది ఎదుర్కొంటున్నారు. సౌకర్యాలు కల్పించాలి.

– సాదం సొమ్మ, స్థానికురాలు

మూత్రశాలలు నిర్మించాలి..



ప్రభుత్వం ఎన్నో ఉచిత పథకాలు ప్రవేశ పెడుతోంది. కానీ అందరికి వైద్యం అందించే ఆరోగ్య ఉప కేంద్రంలో పరీక్షలకు వచ్చే మహిళల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. వెంటనే నిర్మించాలి.

– మారపాక రమేశ్, స్థానికుడు

హరితహారాన్ని విస్మరిస్తే ప్రాణవాయువు కరువు



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

దేవరుప్పుల: హరితహారాన్ని విస్మరిస్తే మానవ లోకానికి ప్రాణవాయువు కరువవుతుందని ఎంపీడీఓ కె.లక్ష్మీనారాయణ అన్నారు. సీతారాంపురం నర్సరీని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పదిహేను ఏళ్లుగా వ్యవసాయ అభివృద్ధి పేరిట.. ఉన్న చెట్లను నరికి పెంపకాన్ని రైతులు విస్మరించారని, తద్వారా ఆక్సిజన్ దొరక్క అనేక మందికి పలు రోగాలు విస్తరిస్తున్నాయన్నారు. ఇలాంటి దుష్పరిణామాలను ఎదుర్కొనేందుకు తలపెట్టిన హరితహారం లక్ష్యసాధన ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఇజిఎస్ ఎపిఓ కమ్మగాని శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు యాదగిరి, వెంకటేశ్వర్లు, నర్సింహ, నర్సరీ సంరక్షకులు ఉన్నారు.